ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలివిగా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు



TGTEL/25/A1132

మానవాళికి

# జనం వార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..





'జనం వార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889



మేడ్చల్ | బుధవారం | 22.04.2026 | సంపుటి : 1 | సంచిక : 295 | పేజీలు : 8 | వెల : 2/- | ఎడిటర్: దూసరి రవీందర్ గౌడ్




10

ఇరాన్ చమురు గమ్యస్థానం అమెరికానే

ట్రంప్ ఆసక్తికర పోస్టు



## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, ఏప్రిల్ 21 : తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 38ను విడుదల చేసింది. ఈ బదిలీల పక్రియ మే 1 నుంచి

మిగతా 2 లో

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

### ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ ఏదీ

### ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న వెల్లడి

తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 22 నుంచి తలపెట్టిన సమ్మెపై ఆర్టీసీ జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలి.



ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన పక్రియ ఇప్పటికీ మొదలుపెట్టలేదు. కాలయాపన కోసమే విలీన కమిటీ వేశారు. నష్టాల్లో ఉన్న మెట్రోను ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 21 : ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్

-మిగతా 2 లో..



02

## సమ్మె ఆలోచన విరమించండి

### చర్చలకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే.. ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసీ బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు.



## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

### కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ఖమ్మం,ఏప్రిల్ 21 : ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి

-మిగతా 2 లో..

# ఔను.. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

### కేసీఆర్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు

### హుందాగా మాట్లాడడం నేర్చుకుంటే మంచిది

### కావాలనే కేసీఆర్ సభరోజు సభ పెట్టారు

### కురచ బుద్ధి చాటుకున్న రేవంత్ రెడ్డి

### మాజీ మంత్రి హరీశ్‌రావు

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.



హైదరాబాద్, ఏప్రిల్ 21 : ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో

-మిగతా 2 లో..

# అబద్దాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరు

### పదేళ్లలో అబద్దాలతోనే పాలన చేశారు

### బిఆర్ఎస్‌లో ఇప్పుడు పంపకాల పంచాయితీ

### రబీ ధాన్యంసేకరణపై అధికారులతో కోమటిరెడ్డి సమీక్ష



అబద్దాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు. కేసీఆర్ గతంలో దళితుడిని సీఎం చేస్తాం.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం.. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్న పదేండ్లలో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. అబద్దాలు చెప్పి మోసం చేయడం కెసిఆర్ నైజం అని మంత్రి ఎద్దేవా చేశారు.

నల్గొండ, ఏప్రిల్ 21 : బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడో విచ్చిన్నమైందని.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీలో పంపకాల కోసం అధిపత్య పోరు జరుగుతుందన్నారు. ఫ్యామిలీ టెన్షన్స్‌తో కేసీఆర్ ఫ్రస్టేషన్లో ఉన్నారని.. అందుకే జగిత్యాల సభలో నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. కేసీఆర్ ఫస్ట్ ఆయన ఇల్లు చక్కదిద్దుకోవాలని ఆ తర్వాత పార్టీ పునర్నిర్మాణం గురించి ఆలోచించాలని సూచించారు. జీవన్ రెడ్డి

-మిగతా 2 లో..



## బెంగాల్‌లో తొలిదశ ప్రచారానికి తెర

### 23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్

### బైక్ ర్యాలీలపై ఇసి నిషేధం విధింపు

కోల్‌కతా, ఏప్రిల్ 21 : అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్ సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. తొలిదశ పోలింగ్ ప్రచారపర్వం ముగిసింది. ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలకు ఉపక్రమించింది. బైక్ ర్యాలీలను పూర్తిగా నిషేధించింది. రాత్రిపూట

-మిగతా 2 లో..



### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 135 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 162 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 235 (కిలో) |
| స్కిన్ లెస్ | 267 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74

## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ప్రైవేట్ పరం చేసే యత్నాలను అడ్డుకుంటాం

### ప్రజలు సమస్యల్లో ఉంటే సభలతో కాలయాపనా

### 25న రాజకీయ శక్తిగా ముందుకు రాబోతున్నాం

### జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 21 :ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికులంటే లెక్కలేనితనంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు. ఆర్‌టిసిలో కార్మికులు లేకుండా చేసి సంస్థను ప్రైవేట్ పరం

-మిగతా 2 లో..



## త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమ పేలుడు ఘటన మృతుల సంఖ్య 13

తిరువనంతపురం, ఏప్రిల్ 21 : కేరళ త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించిన ఘటనలో మృతుల సంఖ్య 13 కు చేరింది. 30 మంది గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా

-మిగతా 2 లో..

## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

### తెలంగాణ భవన్‌లోనే సమావేశాలు

### తాజా రాజకీయ పరిణామాలపై చర్చించే ఛాన్స్



హైదరాబాద్, ఏప్రిల్ 21 : భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం, రజతోత్సవాల ముగింపు కార్యక్రమాలకు సిద్ధం అవుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 27వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో

-మిగతా 2 లో..



## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

(మొదటిపేజీ తరువాయి)

శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యానించారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.




## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ ఛైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికీ సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## సమ్మె ఆలోచన విరమించండి



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు. తన వినతిని అర్థం చేసుకుని తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

మే 31 వరకు జరగనుంది. ఒకేచోట మూడేళ్లు పనిచేసిన ఉద్యోగుల బదిలీలకు సర్కార్ అనుమతి ఇచ్చింది. నాలుగేళ్లకు మించి ఒకేచోట పోస్టింగ్‌లో ఉండరాదని స్పష్టం చేసింది. భార్యాభర్తలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ముందుగా ప్రాధాన్యం ఉండనుంది. మొత్తం ఉద్యోగులలో 40 శాతానికి మించకుండా మాత్రమే బదిలీలు చేపట్టాలని సర్కార్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మళ్లీ బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. బదిలీలను కౌన్సెలింగ్ ద్వారా అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

# అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్‌ను మించినోళ్లు లేరు

(మొదటిపేజీ తరువాయి)

లాంటి సీనియర్ లీడర్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. 2039 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. జగిత్యాలలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. ఈ క్రమంలో కెసిఆర్ ప్రసంగంపై మంత్రి దుయ్యబట్టారు. తెల్లారితే కొందరు నా చావు కోరుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. నా చావు కోరుకుంటున్నారని కేసీఆర్ అనడం సరికాదని.. మేమేప్పుడు ఆయన చావుని కోరుకోలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులే సీఎం రేవంత్ రెడ్డిని ఇష్టానురంగా ఏకవచనంతో మాట్లాడుతున్నారని.. జనం మార్పు కోరుకుని ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఉక్రోషంతో ఊగిపోతున్నారని విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని.. చివరకు ఔటర్ రింగ్ రోడ్డుని కూడా అమ్మేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటి దీన స్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టేసి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు నినాదాలు చేశారు..? పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకా.. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా.. ఎందుకు రేవంత్ ప్రభుత్వం పోవాలని ప్రశ్నించారు. ఇకపోతే రబీ ధాన్యం సేకరణపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పెంచాలని ఆదేశించారు. అన్ని కేంద్రాలకు అవసరమైన లారీలు ఇవ్వాలని.. రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని పేర్కొన్నారు. ధాన్యం ఎక్కువ వచ్చే గ్రామాలకు ఎక్కువ



లారీలు పంపాలి. రోడ్లపై ధాన్యం పోయకుండా స్కూళ్లు, ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రం పెట్టాలి. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి 3.78 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం. కేసీఆర్, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డితినే బియ్యమే పేదలకు పంపిణీ చేస్తున్నాం. పదేళ్లలో అప్పులు చేసి వెళ్లి.. ఒకేసారి బంగారు తెలంగాణ చేయాలంటే సాధ్యమేనా.. అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం నిల్వల విషయంలో రూ.11 వేల కోట్ల కుంభకోణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొంత మేర ధాన్యం రికవరీ చేయించాం. నల్గొండ జిల్లాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని మంత్రి తెలిపారు.

## ఔను.. లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

(మొదటిపేజీ తరువాయి)

ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మె-ంత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడంపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు. రేవంత్ స్థాయి ప్రజలకు అర్థమైందని అన్నారు. ఇప్పటికైనా నీ స్థాయి తెలుసుకో అని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేసీఆర్ ప్రసంగం అంతా హుందాగా ఉందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు కూడా తీయలేదని పేర్కొన్నారు. కానీ రేవంత్ రెడ్డి ఎంతో ఫ్రస్టేషన్‌తో మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రసంగం స్ట్రీట్ మెన్ కంటే ఘోరంగా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి స్పీచ్‌ను ప్రజలు చూడలేదంటేనే స్టేట్ మూడ్ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ సూచనలు పాటించి.. రెండున్నరేళ్లలోనైనా సరిగ్గా పనిచేస్తే కనీసం డిపాజిట్లు అయినా దక్కుతాయని అన్నారు. కేసీఆర్ వ్యాఖ్యలను బాధ్యతగా తీసుకుంటే బాగుంటుందని అన్నారు.

## బెంగాల్‌లో తొలిదశ ప్రచారానికి తెర

(మొదటిపేజీ తరువాయి)

రాకపోకలను నియంత్రించడం, బైక్‌లపై ఇద్దరు వెళ్లడంపైనా ఆంక్షలు విధించింది. మంగళవారం నుంచే ఆ ఆంక్షలను అమలు చేయాలని ఎన్నికల విధుల్లో ఉండే ఆయా విభాగాలకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ నేపథ్యంలో సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు బైకులు, స్కూటర్లను రోడ్లపైకి అనుమతించరు. వైద్యసేవలు, కుటుంబ వేడుకలు, తదితర అత్యవసర కార్యక్రమాలకు హాజరయ్యే వారిని మాత్రమే అనుమతిస్తారు. బైక్ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించారు. పగటిపూట బైక్‌లపై ఇద్దరు వెళ్లడంపై ఆంక్షలు విధించారు. పాఠశాలలు, కాలేజీ విద్యార్థులను తీసుకెళ్లే వారికి మినహాయింపు ఇచ్చారు. పోలింగ్ రోజు కూడా ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. ఎన్నికల వేళ ఓటర్లపై బెదిరింపులకు పాల్పడటం, పోలింగ్‌కు వెళ్లే వారికి ఆటంకం కలిగించడం, జామింగ్‌లను నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. మినహాయింపు కోరుకునే వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇరుకుగా ఉండే వీధుల్లో నగదు, మద్యం తరలించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు బైక్‌లను ఉపయోగించే అవకాశం ఉందని ఓ అధికారి పేర్కొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్‌టిసి కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమ్మెకు దిగిన ఆర్టిజన్లను బెదిరించి విధుల్లో చేరేలా ఒత్తిడి చేశారని అన్నారు. ప్రజలందరూ సమస్యల్లో ఉంటే అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయని మండిపడ్డారు. కార్మికులంటే ఈ ప్రభుత్వానికి లెక్కలేదని అన్నారు. ఆర్‌టిసిని ప్రైవేటుపరం చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరిచారు. వెంటనే ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం, ప్రతిపక్షం సభలు పెట్టాయంటూ మండిపడ్డారు. ప్రతిపక్షం ఉట్టికథలు చెబితే.. ప్రభుత్వం పిట్టకథలు చెప్పిందంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ సభలో బీజేపీపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడలేదని జాగృతి అధ్యక్షురాలు నిలదీశారు. వెయ్యి ఏళ్లైనా బీఆర్ఎస్ మారదని కవిత వ్యాఖ్యానించారు. గుంటనక్క నిన్న ఢిల్లీ వెళ్లి ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిసిందన్నారు. ప్రాజెక్ట్‌ల్లో అవినీతి నుంచి బయటపడేందుకు ఆర్ఎస్ఎస్‌తో చర్చలు జరిపారంటూ కవిత ఆరోపించారు. ఈనెల 25న తెలంగాణ రాజకీయాల్లోకి నూతన రాజకీయ శక్తిగా వస్తున్నామని, ప్రజలందరికీ ఈ వేదిక నుంచి ఆహ్వానం పలుకుతు న్నామని చెప్పారు. పార్టీ ఆవిర్భావ సభకు సిరిసిల్ల నుంచి పార్టీ కార్యకర్తలు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే క్యాడర్ వాహనాలకు ఎలాంటి ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు, అధికార యంత్రాంగాన్ని కోరారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

రజతోత్సవ సంబరాల ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, సంస్థాగతంగా పార్టీని బలపరిచే అంశాలపై గులాబీ బాస్ మార్గనిర్దేశర చేయనున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త సమీకరణాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గత ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన వ్యూహాన్ని పునర్నిర్మించుకునే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సమావేశం భవిష్యత్తు ఎన్నికల వ్యూహాలు, ప్రజల్లో తిరిగి బలం పెంపొందించుకోవడం, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంపై దృష్టి సారించనుంది. బీఆర్ఎస్ ప్రస్తుతం తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడానికి ప్రయత్నిస్తోంది. గ్రామస్థాయి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం పెంచడం, యువతను ఆకర్షించడం, పాత సభ్యత్వాలను తిరిగి క్రియాశీలం చేయడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానునట్లు సమాచారం. ఈ నెల 27వ తేదీన తెలంగాణ భవన్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ ముగింపు సమావేశం పార్టీ భవిష్యత్తు దిశను నిర్ణయించే కీలక ఘట్టమని కేడర్ భావిస్తోంది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ద్వారా గులాబీ పార్టీ తన రాజకీయ వ్యూహాలను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సంస్థాగత నిర్మాణంపై గులాబీ కేడర్‌కు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడం, కొత్త కమిటీల ఏర్పాటు, నాయకత్వ బాధ్యతల పునర్వ్యవస్థీకరణపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే సభ్యత్వాల పునరుద్ధరణ కార్యక్రమంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు రూపొందించనున్నట్లు సమాచారం. ఈ సమావేశానికి బీఆర్ఎస్ కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్లు పాల్గొననున్నారు.

## త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమ పేలుడు ఘటన

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. పూరం వేడుక కోసం ముండతికోడ్‌లో నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రాల్లో ఈ ప్రమాదం జరిగింది. స్థానికంగా పంటపొలాల్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్‌లలో బాణసంచా తయారు చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, ఘటన సమయంలో మొత్తం అక్కడ ఎంతమంది కార్మికులు ఉన్నారనే విషయంపై స్పష్టత లేనప్పటికీ.. వారి కోసం తెప్పించిన ఆహార ప్యాకెట్ల ఆధారంగా దాదాపు 40 మంది ఉండవచ్చని అధికారులు అంచనా వేశారు. సమీప ప్రాంతాల్లోనూ బాణసంచా నిల్వ కేంద్రాలు ఉండటం, వరుసగా పేలుడు జరగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని రెస్క్యూ బృందాలు వెల్లడించాయి. అయితే, అధిక ఉష్ణోగ్రతలు ప్రమాదానికి ఓ కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు స్థానిక మెడికల్ కాలేజీలో ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ అధికారులకు సూచించారు. తీవ్రంగా గాయాలైన బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర రాష్ట్రాల వైద్య నిపుణుల సాయం తీసుకోవాలని సూచించారు.

## రీల్స్ మోజులో బిల్డింగ్ పైనుంచి పడ్డ బాలుడు

**చికిత్స పొందుతూ మృతి**

**హైదరాబాద్,ఏప్రిల్ 21 :** గంటలు తరబడి రీల్స్ స్క్రోల్ చేస్తూ టైం వేస్ట్ చేసేవారు కొందరైతే... రీల్స్ కోసం రిస్క్ చేసి ప్రాణాల మీదకు తెచుకునేవారు మరికొందరు. రీల్స్ కోసం రిస్క్ చేసి మరో బాలుడు ప్రాణాలు వదిలాడు. హైదరాబాద్ లో దారుణం జరిగింది. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ బిల్డింగ్ పై నుంచి జారిపడి బాలుడు మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్ లోని నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గాంధీ బొమ్మ బస్తీకి చెందిన 14 ఏళ్ళ బాలుడు మితున్ రీల్స్ చేస్తూ బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందాడు. ఏప్రిల్ 5న జరిగిన ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ మిథున్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మితున్ బిల్డింగ్ మీద నుంచి కిందపడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. బాలుడి మృతదేహాన్ని బీహార్ కు తరలిస్తున్నారు బంధువులు. మితున్ మృతితో అతని కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాళేశ్వరం కమిషన్‌పై నేడు తీర్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై ఏర్పాటు చేసిన కమిషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక తీర్పు ఇవ్వనుంది. ఈ కమిషన్‌ను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ ఘోష్ నేతృత్వంలోని కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ వారు కోర్టును ఆశ్రయించారు. ఇదిలా ఉండగా, కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకూడదని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నేడు వెలువడే తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో కోర్టు తీసు కునే నిర్ణయం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## తెలంగాణకు 8 కొత్త రైళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** రైల్వే మంత్రిత్వ శాఖ తెలంగాణకు ఎనిమిది కొత్త రైళ్లను ప్రకటించింది. హైదరాబాద్‌లోని కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి స్టేషన్ల నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా ఈ కొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. హైదరాబాద్ నుంచి ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌లు భువనేశ్వర్, తిరుచానూరు, తిరుపతి, శ్రీ గంగానగర్, జైపూర్ వంటి ముఖ్యమైన నగరాలకు కనెక్టివిటీని పెంచుతాయని, దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కాగా, ఈ రైళ్లు మే నుంచి జూలై మధ్య దశల వారీగా ప్రారంభం అవుతాయి. రైళ్లన్నీ వారానికి ఒకసారి నడుస్తాయి. కాగా, తెలంగాణకు ఎనిమిది రైళ్లను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌లకు కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## భవన నిర్మాణదారులకు ఊరట

- ఖాళీ స్థలాల పన్నులో 50శాతం రాయితీ
- పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ

**అమరావతి, ఏప్రిల్ 21 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవన నిర్మాణదారులకు, భూ యజమానులకు భారీ ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాళీ స్థలాలపై పన్ను చెల్లింపు విధానంలో సవరణలు చేస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన చట్ట సవరణలకు అనుగుణంగా, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారిక జీవోను విడుదల చేశారు. దీని ప్రకారం భవన నిర్మాణ సమయంలో చెల్లించాల్సిన ఖాళీ స్థలం పన్నుపై 50 శాతం రాయితీ లభించనుంది. భవన నిర్మాణ అనుమతి పొంది, నిర్మాణం ప్రారంభించిన సమయం నుంచి ఆ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ అయ్యే వరకు ఈ 50 శాతం రాయితీ వర్తిస్తుంది. గతంలో నిర్మాణం జరుగుతున్న సమయంలో కూడా పూర్తి స్థాయిలో పన్ను చెల్లించాల్సి వచ్చేది, ఇప్పుడు ఆ భారాన్ని ప్రభుత్వం సగానికి తగ్గించింది. మున్సిపల్ చట్టాల్లోని నిబంధనల వల్ల నిర్మాణదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడానికి, సామాన్యులపై భారం తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ మేరకు చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. పెద్ద ప్రాజెక్టులు నిర్మించే సమయంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ రావడానికి ఏళ్ల సమయం పడుతుంది. అప్పటివరకు ఖాళీ స్థలం పన్ను భారం సగానికి తగ్గడం వల్ల ప్రాజెక్టు వ్యయం తగ్గుతుంది. వ్యక్తిగత గృహ నిర్మాణదారులకు కూడా ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ నిర్ణయం వల్ల భవన నిర్మాణ రంగంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. నిర్మాణ అనుమతి పొందిన తర్వాత మాత్రమే ఈ 50 శాతం రాయితీ వర్తిస్తుంది. కేవలం ఖాళీగా ఉంచిన స్థలాలకు (నిర్మాణ అనుమతి లేనివి) యథావిధిగా పూర్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒకసారి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చిన తర్వాత, ఆ స్థలం పన్ను రద్దయి, భవన పన్ను అమల్లోకి వస్తుంది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై నిర్మాణ రంగ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

**నార్వే బృందంతో మంత్రి శ్రీధర బాబు**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ–నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవ కాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ, ÷– లకైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేం దుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ–నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాద నపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

## తమిళనాడు ప్రచారంలో ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

- మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతలు
- అలా అనలేని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే



**చెన్నై, ఏప్రిల్ 21 :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివాదంలో చిక్కుకున్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చెన్నైలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో ఆయన క్షమాపణలు చెప్పాలంటూ భాజపా డిమాండ్ చేసింది అన్నాడీఎంకే–భాజపా పొత్తును ప్రశ్నించిన ఖర్గే.. ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రిని 'టెర్రరిస్టు'గా అభివర్ణించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే నని విమర్శించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరిరోజైన మంగళవారంనాడు ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ప్రచార సభలో చేసిన టెర్రరిస్టు వ్యాఖ్యలపై ఖర్గే వివరణ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, సీబీఐ, ఈడీ, ఆదాయం పన్ను శాఖ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఆ సందర్భంలోనే తాను మాట్లాడానని, మోదీని టెర్రరిస్టు అని తాను అనలేదని చెప్పారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పడమే తన ఉద్దేశమని వివరించారు. కాంగ్రెస్, డీఎంకే కూటమి సాగించిన ప్రచారంపై మీడియా అడిగినప్పుడు, చాలాబాగా జరిగిందని, అన్ని చోట్ల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం తమ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖర్గే సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ ఒకే వేదిక నుంచి ప్రచారం సాగించకపోవడంపై అడిగినప్పుడు, ఆ విధంగా చూడకూడదని, ప్రతి ఒక్కరూ ప్లానింగ్ ప్రకారమే ప్రచారం చేస్తుంటారని చెప్పారు. 'నేను ఒకచోట నుంచి ప్రచారం చేస్తే, రాహుల్ మరో చోట ఉంటారు. ఎవరు ఎక్కడ ప్రచారం చేసినా సమష్టి ఆలోచనతోనే ప్రచారం సాగుతుంది. అంతా కలిసికట్టుగా పోరాటం సాగించాం. మేము గెలుస్తాం' అని ఖర్గే సమాధానమిచ్చారు. మోదీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈ అవమానకర వ్యాఖ్యలపై ఖర్గే, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు స్పందించారు. తాను ఎప్పుడూ మోదీని ఉగ్రవాది అని అనలేదన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ప్రధాని మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఖండించారు. కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్‌కు ఆయన చేసిన వ్యాఖ్యలు అద్దంపడతాయన్నారు. ఆయన నోరుజారి ఈ వ్యాఖ్యలు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిరోజూ తన ప్రసంగాల్లో ప్రధానిని నిందిస్తుంటారని, ఈరోజు రాహుల్ తరఫున మల్లికార్జున్ ఖర్గే ఆపని చేశారని అన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ ఒసామా బిన్ లాడెన్‌ను ఒసామాజీ అని, జకీర్ నాయక్‌ను శాంతిదూత అని సంబోధిస్తుంటుందని ఎద్దేవా చేశారు. ప్రధానిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు నిందించినా ప్రజలు శిక్షిస్తూనే వచ్చారని, ఈసారి కూడా ప్రజలు గట్టి సమాధానం ఇస్తారని అన్నారు.

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

**బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలాంటి మాటలా**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధానమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై.. ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు తమను ద్వేషిస్తున్నారని తెలిసి ఆవేదనతో, ఆక్రోశంతో ప్రధానమంత్రి మీద ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం

**లారీలో చెలరేగిన మంటలు**

**గోదావరిఖని, ఏప్రిల్ 21 :** గోదావరిఖనిలో అగ్నిప్రమాదం జరిగింది.. పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంగళవారం (జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి..గోదావరిఖనిలోని గంగా నగర్ పెట్రోల్ బంక్ దగ్గర అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గత కొన్నిరోజులుగా పెట్రోల్ బంక్ దగ్గర ఆగి ఉన్న లారీలో మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగిసి పడటంతో విద్యుత్ తీగలకు కూడా మంటలు వ్యాపించాయి. లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడం, పక్కనే పెట్రోల్ బంక్ కూడా ఉండటంతో భయాందోళనకు గురయ్యారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ÷ర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని అంటున్నారు స్థానికులు. ఈ ఘటనలో ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఆగి ఉన్న లారీకి సంబంధించిన వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు పోలీసులు.

## ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

**కలెక్టర్‌తో మాట్లాడి ఆరా తీసిన మంత్రి**

**అల్లూరి సీతారామరాజు, ఏప్రిల్ 21 :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెదబయలు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయంపై ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెంటనే స్పందించి కలెక్టర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలు అస్వస్థతకు గురవడం ఫుడ్‌పాయిజన్ వల్ల కాదని, ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్లే అలసట, అస్వస్థతకు గురయ్యారని వైద్యులు ప్రాథమికంగా గుర్తించారని మంత్రికి అధికారులు వివరించారు. ఈ ఘటనపై మంత్రి సంధ్యారాణి జిల్లా అధికారులతో, పెదబయలు మెడికల్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అలాగే పిల్లలకు ఓఆర్ఎస్‌లు తాగించడంతో పాటు అవసరమైన వైద్య చికిత్స అందిస్తున్నామని మంత్రికి అధికారులు చెప్పారు. ప్రస్తుతం ఆస్పత్రికి తరలించిన సుమారు పదిమంది విద్యార్థులు చికిత్స అనంతరం కోలుకుని హాస్టల్‌లో ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. హాస్టల్లోనే మరో 48 గంటలు డాక్టర్ల పర్యవేక్షణలో విద్యార్థులు ఉండాలని అధికారులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశించారు.

## రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు

**సివిల్ సర్వెంట్స్‌కు సిఎస్ సూచనలు**

**అమరావతి, ఏప్రిల్ 21 :** సివిల్ సర్వెంట్స్ రూల్ ఆఫ్ లాకు లోబడి సేవలు అందించేందుకు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసంధ్భంగా సీఎస్ మాట్లాడుతూ..సివిల్ సర్వెంట్‌లు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగా ఉండాలని అన్నారు. నిరంతరం విజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. భారతదేశ పరిపాలన వ్యవస్థకు సివిల్ సర్వెంట్లు వెన్నెముక వంటివారని పేర్కొన్నారు.. వీరి అంకితభావాన్ని, నిరంతర కృషిని గౌరవిస్తూ ప్రతి ఏడాది ఏప్రిల్ 21న జాతీయ పౌర సేవల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అధికారులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సీఎస్ పేర్కొన్నారు.

## ఎందరో ఆత్మబలిదానాలతో తెలంగాణ

**ఏ ఒక్కరి వల్లనో రాలేదు : కడియం**



**జనగామ, ఏప్రిల్ 21 :** సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ ఏర్పడలేదన్నారు. అయితే దీనిని తానే తెచ్చానని కెసిఆర్ చెప్పుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం పాలైందని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం మాత్రమే వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుందని ఆరోపించారు. ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే వెల్లడించారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుంది' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

## ఆర్టీసీ సమ్మె యథాతథం

**ప్రభుత్వంతో చర్చలు విఫలం**

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అనివార్యం అయ్యింది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో సమ్మెకు వెళుతున్నట్లు జెఎసి ప్రకటించింది. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె అంశం కీలక మలుపు తిరిగింది. టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు విఫలమవడంతో సమ్మె బాట పట్టాలని జేఏసీ నాయకులు నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వంతో జరిగిన తాజా చర్చల్లో సమస్యలకు తక్షణ పరిష్కారం కనిపించలేదని తెలిపారు. ఐఏఎస్ అధికారుల కమిటీ నాలుగు వారాల సమయం కోరగా, దానికి తాము అంగీకరించలేదని వెల్లడించారు. ఇప్పటికే చాలాకాలంగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, మరింత ఆలస్యం సహించలేమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. జేఏసీ నాయకుల ప్రకటన ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి నుంచే ఆర్టీసీ కార్మికులు సమ్మె ప్రారంభించనున్నారు. ఈ సమ్మె తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రవాణా సేవలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. మార్చి 13వ తేదీన సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. సమ్మెకు ముందురోజే చర్చలకు పిలవడం సరైన విధానం కాదని జేఏసీ నాయకులు విమర్శించారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అధికారుల కమిటీ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినా, స్పష్టమైన హామీ ఇవ్వలేదని తెలిపారు. జేఏసీ నాయకులు కార్మికులకు కీలక పిలుపునిచ్చారు. ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని సూచించారు. అన్ని డిపోల్లో సమ్మె విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మె కారణంగా బస్సు సర్వీసులు నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. రోజువారీ ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. ప్రైవేట్ రవాణాపై ఆధారపడాల్సి రావచ్చు. ప్రభుత్వం, కార్మిక సంఘాల మధ్య త్వరగా పరిష్కారించాలని ప్రయాణికులు ఆశిస్తున్నారు. కార్మికుల సమ్మె తెలంగాణలో కీలక పరిణామంగా మారింది. చర్చలు విఫలం కావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, జేఏసీ వైఖరి ఈ సమ్మె భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## నటుడు ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలు

**పంజాగుట్ట స్టేషన్‌లో నటి కరాటే కళ్యాణి ఫిర్యాదు**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** నటుడు ప్రకాష్ రాజ్ పవిత్రమైన రామాయణంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపుతున్నాయి. ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని ఆరోపిస్తూ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి హైదరాబాద్ లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కోజికోడ్‌లో జరిగిన కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ప్రకాష్ రాజ్ ప్రసంగిస్తూ.. రామాయణాన్ని వింతగా విశ్లేషించారు. ఒక చిన్నారుల నాటకాన్ని ఉటంకిస్తూ.. శ్రీరాముడు, లక్ష్మణుడు ఉత్తరాది నుండి వచ్చిన వలస కూలీలని, వారు దక్షిణాదికి వచ్చి రావణుడి తోటలో పండ్లు దొంగిలించారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, దీనికి జీఎస్టీ ని ముడిపెడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా అవుతున్నాయి. పవిత్ర ఇతిహాసాన్ని వక్రీకరించి, మతపరమైన సామ–రస్యాన్ని దెబ్బతీసేలా ఆయన ప్రసంగం ఉందని కళ్యాణి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కరాటే కళ్యాణి పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ ఎం. రామకృష్ణను కలిసి ఫిర్యాదును అందజేశారు. ప్రకాష్ రాజ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196 , 299 , 353 , ఐటీ చట్టం సెక్షన్ 67 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆమె కోరారు. రామాయణం అనేది కోట్ల మంది భారతీయుల విశ్వాసం. దానిని వక్రీకరించి మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. వివాదాస్పద వీడియోలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ, సాక్ష్యాధారాలను పోలీసులకు సమర్పించారు. మత విశ్వాసాలను అవమానించేలా, మతాల మధ్య విద్వేషాలు పెంచేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఐఏఎస్ అధికారిపై విచారణ

**కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 :** తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి తన కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ÷వ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటిషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

# వాతావరణ హెచ్చరికలు గుణపాఠం కావాలి!



**భగభగమండుతున్న ఎండలు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత విపరీతంగా ఉంది. దీనికితోడు ఈ యేడు వర్షాలు కూడాతక్కువేనని వాతావరణశాఖ ఇప్పటికే హెచ్చరించింది. వాతావరణ అసమతుల్యత కారణంగా ఇలా జరుగుతోంది. ఏటా హెచ్చరికలు వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రజలకు బాధ్యత లేకుండా పోతోంది. అదేపనిగా నదుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడవులను నరికి వేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. బయటకు వెళితే ఎక్కడైనా చెట్టునీడ కనిపించడం లేదు. ఇకపోతే ఇప్పటికే రైతులకు ఎరువులు అందడం లేదు. నీటి పారకం తగ్గింది. వాతావరణ కాలుష్యం పెరుగుతోంది.**

నీటిని సక్రమంగా వాడుకునే పద్దతులు నేటికీ అమలు కావడం లేదు. అధికంగా ఎరువులు వాడకం వల్ల భూసారం తగ్గిపోతోంది. ఒకవైపు అమెరికా యుద్ధోన్మాదం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ ఈపాటికే హెచ్చరించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే, జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. పరిస్థితులను ముందే గమనించి వచ్చే వర్షాకాలానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

సాగునీటికి అవసరమైన వర్షాలు ఎలా ఉన్నా మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందు చూపుతో ఆధారపడి ఉన్నాయి. ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వల్ల, విత్తనాలూ, ఎరువులూ సమకూర్చక పోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురవుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితులను గుర్తించి ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకుల సంక్ష్యం కావాలి. ఏటా ఖరీఫ్ కాలం అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా చూస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే అయినా పాలకులు దృష్టిలోపం కారణంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కూలీల కొరత కూడా తీవ్రంగా ఉంటోంది. జనాభా అత్యధికంగా ఉన్నా రైతులకు కూలీలు దొరకడం లేదు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోడంతో యువరైతులు వ్యవసాయం వదిలేస్తున్నారు. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం సమస్యగా మారింది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప-అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. సాగుకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయశాఖ ప్రణాళిక రూపొందించాలి. అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ పాలకులు ముందుచూపుతో సాగాలి. ఇకపోత తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ వేసవిలో సమస్య తీవ్రత కనిపిస్తోంది. తెలంగాణ, ఎపిల్లో ఎప్పటికప్పుడు సమస్యలను ఆకళింపు చేసుకుని సాగాలి. ఈ రెండు నెలల పాటు తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

# ఫార్మాసిటీ భూముల్లో సాగు కుదరదు

**రైతులను హెచ్చరించిన అధికారులు**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన**



**రంగారెడ్డి, ఏప్రిల్ 21 :** ఫార్మాసిటీ భూములకు సంబంధించి రంగారెడ్డి జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రాజెక్టు కోసం భూములిచ్చిన రైతులు ఇకపై అక్కడ వ్యవసాయం చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములను ఆర్డీవో అనంతరెడ్డి శనివారం స్వయంగా పరిశీలించారు. నానక్ నగర్, మేడిపల్లి, కుర్మిద్ద, తాటిపర్తి గ్రామాల్లో పర్యటించిన ఆయన.. అక్కడి అసైన్డ్ భూముల స్థితిగతులను అంచనా వేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి జారీ చేసిన తాజా ఆదేశాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. గతంలోనే ఫార్మాసిటీ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 14 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించింది. ఈ భూములకు సంబంధించి రైతులకు ఇప్పటికే పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగిందని ఆర్డీవో గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం అందుకున్న రైతులు, రాబోయే వర్షాకాలం సీజన్‌లో సేకరించిన భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు వేయకూడదని, ఎలాంటి పంటలు సాగు చేయవద్దని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నష్టపరిహారం పొందిన తర్వాత ఆ భూమిపై హక్కులు ప్రభుత్వానికే ఉంటాయని, కాబట్టి అక్కడ వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలను పాటించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ అయ్యప్పతో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ శివార్లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గత కొంతకా లంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ.. భూముల స్వాధీనం విషయం లో ప్రభుత్వం పక్కాగా వ్యవహరిస్తోంది. గతంలో భూసేకరణ సమయంలో కొన్ని గ్రామాల రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసి నప్పటికీ.. మెజారిటీ రైతులకు పరిహారం అందించి భూమిని స్వా ధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ భూములను అభివృద్ధి పనులకు సిద్ధం చేస్తున్న తరుణంలో.. అక్కడ మళ్లీ సాగు చేపడితే పనులకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరైనా ఆదేశాలు ధిక్కరించి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

# అప్పుడు కేసీఆర్‌కు.. ఇప్పుడు రేవంత్‌కు

- ఏటీఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్
- రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పటికీ కలవవని.. కలిసి పోటీ చేయమని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## దస్తగిరి హత్యపై ప్రభుత్వం సీరియస్

**నిత్యానంద రెడ్డి కోసం పోలీసుల గాలింపు**

**కడప, ఏప్రిల్ 21 :** నగరంలో జరిగిన వైసీపీ కార్యకర్త పెద్దదస్తగిరి హత్య కేసుపై ప్రభుత్వం సీరియస్ అయింది. పోలీసులు లోతుగా విచారణ చేస్తూ కేసును అన్ని కోణాల నుంచి పరిశీలిస్తున్నారు. హత్య వెనుక ఉన్న కారణాలను బయటపెట్టడానికి ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. దస్తగిరి హత్యతో సంబంధం ఉన్న వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నిత్యానంద రెడ్డిని వీలైనంత త్వరగా అరెస్ట్ చేసి విచారించాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. హతుడు పెద్దదస్తగిరి ఇంట్లో నిర్వహించిన తనిఖీల్లో వైసీపీ నేతలకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 145 ఎకరాల భూములకు సంబంధించిన పత్రాలు ఉన్నాయి. ఈ భూముల మొత్తం విలువ 100 కోట్ల రూపాయలకు పైగా ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి నివాసంలో గత రాత్రి నాలుగు గంటల పాటు పోలీసులు తనిఖీలు చేపట్టారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు చేపట్టిన విచారణతో వైసీపీ నేతల్లో టెన్షన్ నెలకొంది.

# తమిళ భవిష్యత్ కోసం ఎన్డీయేకు ఓటేయండి

- పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి
- మోడీ నేతృతత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం
- ఎన్డీఏ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం




**చెన్నై, ఏప్రిల్ 21 :** తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు ప్రజలను కోరుతున్నా. సమర్థులను ఎన్నుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశంలో చెన్నై కీలక స్థానంలో ఉందని.. ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. నగర అభివృద్ధి గణనీయంగా మందగించిందని.. చెన్నై ఎయిర్‌పోర్టు పరిస్థితి సంతృప్తికరంగా లేదన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందాయని.. ఐటీ, మౌలిక వసతులు, పెట్టుబడుల విషయంలో ముందున్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తమిళనాడులో సీఎం చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఎన్డీఏకి మద్దతు కోరుతూ చెన్నైలో చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు ఎన్‌డిఎ నేతలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తమిళనాడుకు గొప్ప చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉంది. ఒకప్పుడు చెన్నై ప్రధాన కేంద్రంగా సినీ పరిశ్రమ, ఉద్యోగ అవకాశాలు విస్తారంగా ఉండేవి. నా వివాహం కూడా ఇక్కడే జరిగింది. ఈ నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్, అన్నాదురై వంటి మహానుభావులు తమిళనాడులో జన్మించారు. దేశానికి గొప్ప మేధావులను ఈ రాష్ట్రం అందించింది. కానీ, ప్రస్తుతం చెన్నైలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి దెబ్బతింది. మహిళలపై నేరాలు సుమారు 59 శాతం మేర పెరిగాయి. కస్టోడియల్ డెత్ కేసులూ పెరిగాయి. నకిలీ మద్యం ఘటనలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. చెన్నై ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెద్దగా మార్పు కనిపించడం లేదు. 1995 నుంచి చాలా రోడ్లు అలానే ఉన్నాయి. వర్షాలు పడితే నగరంలో రోడ్లు మునిగిపోతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. ?తమిళనాడుకు కేంద్రం నుంచి సమృద్ధిగా నిధులు వచ్చాయి. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌కు ఎంజీ రామచంద్రన్ పేరు పెట్టింది కేంద్ర ప్రభుత్వమే. ?హైస్పీడ్ రైలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారుతాయి. ప్రకాశవంతమైన భవిష్యత్, మంచి ఉద్యోగ అవకాశాలు కావాలంటే ప్రజలు ఈసారి జాగ్రత్తగా, తెలివిగా ఓటు వేయాలి. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతంగా కొనసాగుతోంది. కేంద్ర, రాష్ట్ర సమన్వయం ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. కేవలం రాజకీయ కారణాలతో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వెళ్లకూడదు. రాజకీయ లాభాల కోసం రాష్ట్రానికి నష్టం చేయడం సరైంది కాదు. అన్ని రాష్ట్రాలు కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోదీకి సహకరించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పార్లమెంట్‌లో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను కాంగ్రెస్, డీఎంకే పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు రావాల్సిన ప్రాతినిధ్యాన్ని అడ్డుకుని ద్రోహం చేశాయి. దక్షిణాది రాష్ట్రాలకు లెక్కల ప్రకారం సీట్లు తగ్గుతాయని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవానికి సీట్లు పెరుగుతాయి. బిల్లులో స్పష్టంగా సీట్ల పెంపు గురించి పేర్కొన్నారు. తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లు ఉండగా.. 59కి పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ సీట్లు పెరుగుతాయి. డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు. సమతుల్యమైన ఫార్ములాతోనే సీట్ల పునర్విభజన జరుగుతుంది. కానీ ప్రస్తుత జనగణన ఆధారంగా చూస్తే దక్షిణాది రాష్ట్రాలు వెనుకపడే ప్రమాదం ఉంది. ఆర్థిక సంస్కరణల వల్లే దక్షిణాది రాష్ట్రాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. పర్ క్యాపిటా ఆదాయం గణనీయంగా పెరిగింది. నేను కూడా ద్రవిడ వ్యక్తినే. దక్షిణాది అభివృద్ధి పట్ల నాకు ప్రత్యేక దృష్టి ఉంది. ??ముందుచూపు ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విజనరీ లీడర్ మోదీ. ఈసారి ఎన్నికల్లో ఎన్డీయేకే మద్దతు తెలుపుదాం' అని చెప్పుకొచ్చారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం అధికారంలో ఉంది. కేంద్రం ఉదారంగా నిధులు ఇస్తున్నప్పుడు వినియోగించుకోవాలి కదా. సంక్షేమ కార్యక్రమాల కోసం చెన్నైకి కేంద్రం రూ.14 లక్షల కోట్లు ఇచ్చింది. కేంద్ర నిధులను దారి మళ్లించడం సమంజసమా అని చంద్రబాబు ప్రశ్నించారు.



## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చింది

**రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడి**

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్దలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# ఈసీ నగర్‌లో ఉచిత వేసవి సైన్స్ శిక్షణ శిబిరం

## మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి: ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు



**చర్లపల్లి, ఏప్రిల్ 21 (జనంవార్త) :** విద్యార్థులు తమ ఇళ్లలో, పాఠశాలలో, సమాజంలో మంచి విలువలతో మెలగాలని, శాస్త్రీయ దృక్పథంతో సమాజాభివృద్ధికి తోడ్పడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఈసీ నగర్ చర్లపల్లిలోని కృప విజ్ఞాన్ సైంటిఫిక్ స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక,పాఠశాల యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి సైన్స్ శిక్షణ శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. శిక్షణ శిబిరంలో భాగంగా టీచర్ శివకుమార్ విద్యార్థులకు పలు రకాల మ్యాజిక్లను ప్రదర్శించి,వాటి వెనుక ఉన్న సైంటిఫిక్ లాజిక్కులను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ప్రబలుతున్న మూఢనమ్మకాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా చిన్న చిన్న ట్రిక్కులను నమ్మి మోసపోవడం విచారకరమని అన్నారు. విద్యార్థులంతా ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ నవసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి పిట్టల నాగరాజు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోట శ్రీనివాస్,జిల్లా కోశాధికారి జెన్నీ, సీనియర్ నాయకులు శేషగిరిరావు,పాఠశాల కరస్పాండెంట్ శరత్ సుదర్శి, ప్రధానోపాధ్యాయులు కృపా సుదర్శి, ఉపాధ్యాయులు రీటా, మిశ్రా,అర్జున్,కిరణ్, కుమారి,విద్యార్థులు పాఠశాల యజమాన్యం పాల్గొన్నారు.





## గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా.. మంచినీటి బావుల పరిశీలన**

**కరీంనగర్, ఏప్రిల్ 21:** ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్, కాట్నపల్లి పంచాయతీ పరిధిలోని మల్లన్నపల్లి గ్రామాల్లో ఉన్న మంచినీటి బావులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి, పంచాయతీరాజ్ మరియు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటిని సరఫరా చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం మంజూరైన ప్రభుత్వ నిధులతో పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్‌లలో లీకేజీలు ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేపట్టి, నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వాటి వివరాలను సమర్పించాలని సంబంధిత నోడల్ అధికారులు, ఎంపీఓలకు సూచించారు. గ్రామాల్లో ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్లు, చేతి పంపుల స్థితి, వినియోగంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీర్ఘకాలిక పరిష్కారానికి శాశ్వత ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, భూగర్భ గనుల శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, ఏఈ, డీఈ వినయ్, ఎంపీడీవో వేణుగోపాల్ చారి, ఎంపీఓ రాజగోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు : కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్, ఏప్రిల్ 21:** విద్యార్థుల భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వసతి గృహాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చొప్పదండిలోని ఎస్సీ సంక్షేమ శాఖ వసతి గృహాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, మరుగుదొడ్లు, డార్మెటరీ హాల్, భోజనశాలను పరిశీలించి శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారంపై మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది హాస్టల్‌లోనే ఉండి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో డిపిఓ జగదీశ్వర్, తహసిల్దార్ నవీన్ కుమార్, వార్డెన్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్‌పై బీజేపీ ఫైర్

**24 గంటల్లో నిర్ణయం తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు**

**కరీంనగర్, ఏప్రిల్ 21:** కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ మండలం, సిర్సపల్లి శివారులో ప్రతిపాదించిన డంపింగ్ యార్డును తక్షణమే రద్దు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హుజురాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్ అంశంపై ప్రభుత్వం 24 గంటల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అల్టిమేటం జారీ చేశారు. "నెల రోజులుగా ప్రజలు రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నా, జేఏసీ ఆధ్వర్యంలో దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దురదృష్టకరం. హుజురాబాద్ ప్రజలపై ఎందుకింత నిర్లక్ష్యం?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమస్య పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారులు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించిన కృష్ణారెడ్డి, హుజురాబాద్ ప్రజల జీవితాలతో ఆటలాడితే బీజేపీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం నుంచి డంపింగ్ యార్డ్ రద్దు నిర్ణయం తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు.

## మిర్యాలగూడ డీఎస్పీగా తుమ్మ ఆనంద్ రెడ్డి



**మిర్యాలగూడ ప్రతినిధి, ఏప్రిల్ 21:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డీఎస్పీగా తుమ్మ ఆనంద్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం వికారాబాద్‌లో ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను డీజీపీ ఉత్తర్వుల మేరకు మిర్యాలగూడకు బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ రాజును సీఐడీ విభాగానికి బదిలీ చేశారు. గతంలో దేవరకొండ డీఎస్పీగా, హాలియా, మిర్యాలగూడ సర్కిల్ సీఐగా, హాలియా ఎస్ఐగా పనిచేసిన ఆనంద్ రెడ్డికి ఈ ప్రాంతంపై మంచి అవగాహన ఉంది. నిబద్ధత కలిగిన అధికారిగా పేరుగాంచిన ఆయన, మిర్యాలగూడలో శాంతిభద్రతల పరిరక్షణలో చురుకుగా వ్యవహరిస్తారని స్థానికులు భావిస్తున్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు మరో ముందడుగు

- "టెక్నాలజీతో మహిళల శక్తివంతం
- సంక్షేమంతో జీవితాల్లో వెలుగు" :

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**కుక్కునూరు , ఏప్రిల్ 21:** పోలవరం నియోజకవర్గంలో మహిళల ఆర్థిక స్వావలంబన, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సహాయకులు (ఖావా)లకు 374 ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేయడంతో పాటు, ప్రధానమంత్రి అనుసూచిత జాతి అభ్యుదయ యోజన (గ్రామీణజీఆ్)లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమం ప్రారంభా నికి ముందు ఎమ్మెల్యేకు మహిళలు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. వెలుగు శాఖ గీతంతో కార్యక్రమం ప్రారంభమై, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. వివోఏలతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, సేవల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామీణ మహిళల సాధికా రతకు డ్వాక్రా సంఘాలు పునాది వంటివని, వాటి బలోపేతం ద్వారానే కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని అన్నారు. వివోఏలు గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే కీలక భూమిక పోషిస్తున్నారని, వారి పనితీరును మరింత సమర్థవంతం చేయడానికి టెక్నాలజీ వినియోగం అవసరమని పేర్కొన్నారు. 5జీ స్మార్ట్‌ఫోన్ల ద్వారా వివోఏలు త్వరితగతిన సమాచారం పంచుకోవడంతో పాటు, పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధి, వారి ఆర్థిక స్థిరత్వమే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. అదేవిధంగా, వివోఏల సంక్షేమం దృష్ట్యా కేవలం రూ. 400 ప్రీమియంతో రూ. 5 లక్షల ఆరోగ్య బీమా సదుపాయం కల్పించేలా వ్యక్తిగతంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం వల్ల వివోఏలు భవిష్యత్తులో ఆర్థిక భద్రతను పొందగలరని పేర్కొన్నారు. పథకం కింద చెక్కుల పంపిణీ సందర్భంగా, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని, స్వయం ఉపాధి అవకాశాలు పెంచుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమం చివరలో ఎమ్మెల్యే స్వయంగా స్మార్ట్ ఫోన్లు మరియు చెక్కులను లబ్ధిదారులకు అందజేసి, వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అడపా నాగరాజు, మెట్ట బుచ్చిరాజు, ములిసెట్టి యుగంధర్, తోట రవి, గుణపర్తి చిన్ని, టిడిపి మండల అధ్యక్షులు సుంకపల్లి సాయి, గ్రీనరీ & బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, కూటమి నాయకులు కొనతాల ప్రసాద్, దుగ్గిన శ్రీనివాస్, మాదేపల్లి శ్రీనివాస్, తమ్మన సాంబ, ఉండవల్లి కిరణ్, ఏపీ డి రాజబాబు, వెలుగు ఏపీఎంలు పద్మావతి, శ్రీనివాస్, ఝాన్సీ, జేమ్స్, నరసింహారావు, భానుమతి పాల్గొన్నారు.

## 100 కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాల నిర్మించాలి

**పూర్వ విద్యార్థులు భారీగా ఐక్యమై ర్యాలీ మహా ధర్నా**



**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 21:** పటాన్చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నాలపై పూర్వ విద్యార్థులు తీవ్రంగా స్పందించారు. వేల కోట్ల విలువైన నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రక్షించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని ఇచ్చారు. ఈ నేపథ్యంలో భారీ ర్యాలీ మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మనం పత్రిక అధినేత ఉప్పరి రమేష్ మాట్లాడుతూ ప్రహరీ గోడ వద్దు పాఠశాల ముద్దు అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలను భూకబ్జాదారులు చెరపట్టాలని ప్రయత్నించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు పాఠశాల కబ్జా వార్త తెలిసిన వెంటనే వందలాది మంది పూర్వ విద్యార్థులు ఒకటిగా ముందుకు రావడం ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. పాఠశాల స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్పందన స్వాగతించినప్పటికీ ప్రహరీ గోడ నిర్మాణం తాత్కాలిక పరిష్కారమేనని దీని బదులు ఆధునిక సౌకర్యాలతో ఆదర్శ పాఠశాల నిర్మించాలని ప్రహరీ గోడ వద్దు ఆదర్శ పాఠశాల ముద్దు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. పూర్వ విద్యార్థుల సంఘం నాయకుడు బెజిగార్ల శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ మధ్య రాత్రి కూల్చివేతలు క్షమించరాని నేరమని, దొంగల్లా మధ్య రాత్రి పాఠశాల భవనాన్ని కూల్చివేయడం పట్ల తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రహరీ గోడ కట్టడం కంటే కొత్త పాఠశాల భవనం నిర్మాణమే మేలని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఇక్కడ 100 కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాల నిర్మించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

## కార్మిక ఉద్యోగ వర్గం సమస్యలను పరిష్కారం చేయాలి : సిఐటియు



**దమ్మపేట, ఏప్రిల్ 21:** తెలంగాణ రాష్ట్రంలో కార్మిక ఉద్యోగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని నిన్న విద్యుత్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రేపు ఆర్టీసీ కార్మికుల కూడా సమ్మెబాట పట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే నెల నెల వేతనాలు అంద లేదని స్కీం వర్కర్లు మున్సిపల్ కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణమని ఒక్కొక్క రంగం సమ్మె బాట పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఉద్యోగ కార్మికులు సమస్యల పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తే కార్మిక ఉద్యోగ వర్గాలు తగిన సమయంలోరేవంత్ సర్కారు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు కవులూరి రామకృష్ణ ఈశ్వరమ్మ రాములమ్మ విజయలక్ష్మి యశోద తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ మెయిన్‌లో అలెన్ విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, ఏప్రిల్ 21 :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రిషి ప్రేమ్‌నాథ్ 100 పర్సంటైల్ సాధించి ఆల్ ఇండియా 8వ ర్యాంక్ పొందాడు. సౌత్ జోన్ జోనల్ హెడ్ మహేష్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం,సామవేదం రఘు కపిష్ అక్షిత్ 99.9976982 పర్సంటైల్‌తో ఎయిర్ -76 ర్యాంక్ సాధించాడు. అలాగే సెంటర్ హెడ్ సౌరవ్ తివారీ ప్రకారం, నియువ్ కొచేటా 99.9962271 పర్సంటైల్‌తో ఎయిర్ -104 ర్యాంక్ పొందాడు. అలెన్ సీఈఓ నితిన్ కుక్రేజా మాట్లాడుతూ, జేఈఈ మెయిన్ 2026లో సంస్థ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుందని, దేశవ్యాప్తంగా నాలుగు మంది రెగ్యులర్ క్లాస్-రూమ్ విద్యార్థులు టాప్-10లో నిలిచారని తెలిపారు.

## అంగన్వాడీ మహిళలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

- గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, విద్యార్థులకు పోషకాహార కిట్ల పంపిణీ
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట, ఏప్రిల్ 21:** ములకలపల్లి మండలం పూసుగూడెం రైతువేదికలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రభుత్వ ఆధ్వర్యంలో అంగన్వాడీ మహిళలకు ఉచితంగా అందిస్తున్న స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ ప్రకారం శ్రీమంతాలు నిర్వహించి అవసరమైన సామగ్రిని అందించారు .అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహాకుంభాభిషేక ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ**

**అశ్వారావుపేట, ఏప్రిల్ 21:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి పర్యవేక్షణలో నిర్వహించనున్న మహా కుంభాభిషేక కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్షించారు . ఈ సందర్భంగా ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహణ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. అనంతరం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఆలయ ప్రాంగణంలో మంజూరైన సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## దేశ మహిళా ద్రోహిగా నిలబడ్డ కాంగ్రెస్

**భారతీయ జనతా పార్టీ కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి**



**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 21:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ మహిళలకు చట్టసభలలో, శాసనసభ, పార్లమెంట్లో, 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రేమతో అనురాగంతో కృషి చేశారని కానీ ఈ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ మహిళా ద్రోహిగా నిలిచిందని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలను శంకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నాడు ఆయన బాలాపూర్ కేంద్రంగా మీడియాతో మాట్లాడుతూ, మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ వారికి మహిళల ఉసురు తగిలి తీరుతుందని, శంకర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించినందుకు గాను రాష్ట్ర మహిళలు కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు, ప్రధాని మోడీ సామాన్య మహిళలకు రాజకీయ అధికారం కల్పించేందుకు ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు అయిన డీఎంకే, టీఎంసీ,అన్న డీఎంకే, సమాజ్ వాది,బీఎస్పీ,పార్టీలు అడ్డుకొని బిల్లు పాస్ కాకుండా, అడ్డం పడ్డాయని ఆరోపించారు ముస్లిం మహిళలకు రిజర్వేషన్ లేదన్న కారణంతో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు రాహుల్ గాంధీ ప్రకటించడం దారుణమని మహిళా బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మరోసారి తన వక్ర బుద్ధిని చాటుకుందని దేశ ప్రయోజనాలు ముఖ్యంగా మహిళా సాధికారత విషయంలో భేదాభిప్రాయాలు పక్కన పెట్టి కలిసికట్టుగా ముందుకు సాగవలసిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు కలిసి స్వార్థపూరితమైన ఒకరితో గొప్ప లక్ష్యాన్ని నీరు గార్చాయని కాంగ్రెస్ పార్టీ తరఫున నిజ స్వరూపాన్ని దేశ అభివృద్ధి మహిళా సాధికారత పై తన వ్యతిరేకతను మరోసారి బట్టబయలు చేస్తుందని అన్నారు. తమ సాధికారతను మోకాలు అడ్డుతున్న తీరును మహిళలు ఖచ్చితంగా కాంగ్రెస్కు తగిన బుద్ధి చెబుతారని భారత ప్రజాస్వామ్యానికి ఏప్రిల్ 17 ఒక చీకటి రోజు అని దేశంలో ప్రతి తల్లి,అక్క, చెల్లి,కుమార్తె, కు అవమానం జరిగిన రోజు అని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలని కాంగ్రెస్ కుటుంబ పార్టీలే అని డూప్లికేట్ గాంధీ స్టాలిన్ అఖిలేష్ కుటుంబాల మహిళలకు మాత్రమే పదవులు ఉండాలా? అని ప్రశ్నించారు రిజర్వేషన్ల అమలు వలన మహిళలు ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో రాజకీయాలలో రాణించగలుగుతారని, దేశ చట్టసభలలోకి మహిళలు రావడం దేశప్రగతికి అవసరమని చట్టసభలలో మహిళా రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడం వారి హక్కులపై గొడ్డలి పెట్టు పెట్టడమేనని, రాజకీయ లబ్ధి కోసమే ఈ బిల్లును అడ్డుకున్నాయని ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షా, సమాధానాలను విపక్షాలు పట్టించుకోలేదని వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమికి మహిళలు గుణ-పాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

జనం వార్త



## హర్మూజ్ దాటిస్తామంటూ నౌకలకు మోసగాళ్ల గాలం..

**హర్మూజ్ :** హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఈ క్రమంలో హర్మూజ్‌లో వందలాది నౌకలు నిలిచిపోయాయి. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు దోపిడీదారులు అధికారుల వేషంలో ఆ నౌకల వద్ద నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. క్రిప్టో కరెన్సీ చెల్లిస్తే దానికి బదులుగా నౌకలను హర్మూజ్ దాటిస్తామని హామీలు ఇస్తూ నౌకల యజమానుల్ని మోసం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రీక్ మ్యారిటైమ్ రిస్క్ మేనేజ్‌మెంట్ సంస్థ మారిస్క్స్ నౌకల యజమానులకు హెచ్చరికలు జారీ చేసింది. "ఇరాన్ అధికారులమని పెత్తనం చెలాయిస్తూ.. క్రిప్టో కరెన్సీ, బిట్‌కాయిన్స్, టెథర్ రూపంలో చెల్లింపులు చేయండి. మీ నౌకలను క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటిస్తాం. అని ఎవరైనా అధికారుల వేషంలో వచ్చి హామీలు ఇస్తే వాటిని నమ్మొద్దు. ఇరాన్ అధికారులు ఇలాంటి అవకాశాలు కల్పించలేదు. ఇది కచ్చితంగా మోసమే" అంటూ మారిస్క్స్ తన ప్రకటనలో వెల్లడించింది. పశ్చిమాసియాలో యుద్ధం మొదలవడానికి ముందు ప్రపంచవ్యాప్తంగా సముద్ర మార్గ చమురు వాణిజ్యంలో సుమారు 20శాతం, ఎల్ఎన్‌జీలో 20శాతం ఈ జలసంధి నుంచే రవాణా జరిగేవి.



## వీసా దరఖాస్తులు..

### భారతీయులకు కెనడా ఊరట

**కెనడా :** భారతీయ వీసా దరఖాస్తుదారులకు కెనడా ప్రభుత్వం ఊరట కల్పించింది. తాత్కాలిక నివాస దరఖాస్తులతో పాటు విజిటర్స్, స్టడీ పర్మిట్స్, సూపర్ వీసా ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గిస్తూ మరింత వేగవంతం చేసింది. ఈమేరకు ఆ దేశ ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ తాజాగా వివరాలు వెల్లడించింది. విజిటర్ వీసాల ప్రాసెసింగ్‌ను 37 రోజుల నుంచి 23 రోజులకు, స్టడీ పర్మిట్ వీసా 4 వారాల నుంచి 3 వారాలకు, సూపర్ వీసా ప్రాసెసింగ్‌ను 202 రోజుల నుంచి 182 రోజులకు తగ్గించింది. తాత్కాలిక వీసా కేటగిరీల్లో మెరుగుదలను ఈ గణాంకాలు వెల్లడి చేస్తున్నాయి. దరఖాస్తుల సంఖ్య, రకం, పనిభారాన్ని బట్టి ఈ ప్రాసెసింగ్ సమయంలో మార్పు ఉంటుందని కెనడా అధికారులు వెల్లడించారు.



## గురుద్వారాలో హింసాత్మక ఘర్షణలు

### 11 మందికి గాయాలు

**గురుద్వారా :** జర్మనీలోని గురుద్వారాలో హింసాత్మక ఘర్షణ చోటుచేసుకుంది. రెండు బృందాల మధ్య చిన్నగా మొదలైన గొడవ, పెరిగి పెద్దదై ఒకరిపైఒకరు పదునైన ఆయుధాలు, కత్తులతో దాడి చేసుకునేవరకు వెళ్లింది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. జర్మనీలోని గురుద్వారాలో జరిగిన ఈ ఘటనలో దాదాపు 40 మంది పాల్గొన్నారు. ఘర్షణ హింసాత్మకంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించినట్టు జర్మన్ మీడియా పేర్కొంది. దాడులు చేసేందుకు పదునైన కత్తులు, పెప్పర్ స్ప్రే, తుపాకీలు ఉపయోగించినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘర్షణకు అసలు కారణం ఏంటనేది తెలియరాలేదని, దానిపైనే దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. "ప్రణాళిక ప్రకారమే ఈ దాడులు చేసినట్టు అనిపించింది. సమావేశంలో ఉన్న కొందరు ప్రార్థనకు ముందు అకస్మాత్తుగా పెప్పర్ స్ప్రే తీసుకొని తమ ప్రత్యర్థులపై చల్లారు. ఆ తర్వాత వారిలో ఓ వ్యక్తి గన్‌తో కాల్పులు జరిపాడు. ఆ దాడికి పాల్పడిన వారి వద్ద పదునైన కత్తులు కూడా ఉన్నాయి. మాజీ బోర్డు సభ్యులకు, ప్రస్తుతం ఉన్న బోర్డు సభ్యులకు గురుద్వారా నిధుల నిర్వహణ విషయంలో వివాదాలు ఉన్నాయి. తుది నిర్ణయం ఎవరు తీసుకోవాలనే విషయంపై ఈ సమావేశం ఏర్పాటుచేశారు. ఘర్షణలు మొదలవగానే కొందరు భయంతో అక్కడినుంచి పారిపోయారు" అని ఈ ఘర్షణను ప్రత్యక్షంగా చూసినవారు తెలిపారు.

## తమిళనాడు తీరప్రాంతానికి వర్ష హెచ్చరిక

**చెన్నై, ఏప్రిల్ 21 :** తమిళనాడు రాష్ట్రంలోని దక్షిణ జిల్లాల తీరప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. ఈ మేరకు చెన్నై ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరాలిలా ఉన్నాయి... ఉత్తర కర్ణాటక నుంచి రాష్ట్రం మీదుగా మన్నార్‌వలైకుడ వరకు ఉపరితల ఆవర్తనం నెలకొంది. ఈ కారణం గా, పశ్చిమ కనుమల సరిహద్దు జిల్లాలు, దక్షిణ జిల్లాల సముద్రీతీరప్రాంతాల్లో మంగళ, బుధవారా ల్లో మోస్తరు వర్షం కురిసే అవకాశముంది. తూణరాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. రాష్ట్రంలోని అంతర్ జిల్లాల్లో ఈ నెల 23వ తేది వరకు ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముంది. రాజధాని నగరం చెన్నైలో రానున్న 48 గంటల వరకు ఆకాశం మేఘావృతంగా ఉంటూ గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

# అమెరికా సీజ్ చేసిన నౌకలో..

## చైనా నుంచి ఇరాన్‌కు క్షిపణి రసాయనాలు



**వాషింగ్టన్ :** ఐక్యరాజ్యసమితిలో యూఎస్ మాజీ రాయబారి, రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ సంచలన ఆరోపణలు చేశారు. హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ పతాకంతో ప్రయాణిస్తున్న 'తౌస్కా' అనే వాణిజ్య నౌకను ఇటీవల అమెరికా సీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ నౌకలో క్షిపణి తయారీలో ఉపయోగించే రసాయనాలు ఉన్నాయని నిక్కీ హేలీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ఇటీవల హర్మూజ్ జలసంధిలో అమెరికా స్వాధీనం చేసుకొన్న నౌక చైనా నుంచి ఇరాన్‌కు వెళుతుందని నిక్కీ హేలీ పేర్కొన్నారు. క్షిపణి తయారీలో వినియోగించే రసాయనాలను అందులో తరలిస్తు న్నట్లు ఆరోపించారు. నౌకను ఆపాలని యూఎస్ దళాలు అనేకసార్లు హెచ్చరించినా, అది పట్టించుకోలేదన్నారు. దీంతో యుద్ధంలో ఇరాన్‌కు చైనా సైనిక సాయం అందిస్తోందనే విషయాన్ని తోసిపుచ్చలేమని వ్యాఖ్యానించారు.

### నౌకను తక్షణమే విడుదల చేయండి..

అమెరికా తమ వాణిజ్య నౌకను సీజ్ చేయడంపై ఇరాన్ విదేశాంగ శాఖ తీవ్రంగా మండిపడింది. నౌకను, అందులోని సిబ్బందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఇది వెంటనే జరగకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఓ ప్రకటనలో అమెరికాను హెచ్చరించింది. ఈ ఆపరేషన్‌లో సిబ్బందిని, వారి కుటుంబాలను బెదిరించి అమెరికా దళాలు.. బందీలుగా చేసుకున్నాయని ఆరోపించింది. అంతర్జాతీయ సంస్థలు వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని, నౌకను, అందులోని సిబ్బంది క్షేమంగా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరింది. జాతీయ ప్రయోజనాలను, తమ పౌరుల హక్కులను కాపాడుకొనేందుకు ఇరాన్ అన్ని మార్గాలను వాడుతుందని వెల్లడించింది.

# ఎంత బెదిరించినా.. తగ్గేదేలే : ఇరాన్

**ఇరాన్ :** పాకిస్థాన్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య జరగాల్సిన రెండోవిడత చర్చలు జరుగుతాయా, లేదా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈక్రమంలో ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో.. వారితో చర్చలకు అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పేశారు. కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనతో పాటు తమ నౌకల రాకపోకలపై దిగ్బంధనం విధించడంతో ట్రంప్ దౌత్య సంబంధాలను దెబ్బతీశారని ఘాలిబఫ్ ఆరోపించారు. టెహ్రాన్ లొంగిపోయేలా ఒత్తిడి చేసేందుకు, యుద్ధం తిరిగి ప్రారంభించడానికి ఈ చర్చలను ఓ సాకుగా చూపేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారన్నారు. అయితే బెదిరింపుల మధ్య జరిగే చర్చలను ఇరాన్ ఎప్పటికీ అంగీకరించదని స్పష్టంచేశారు. గత రెండు వారాలుగా యుద్ధంలో సరికొత్త వ్యూహాల అమలుకు ఇరాన్ ప్రణాళికలు రచిస్తోందని ఆయన హెచ్చరించారు.



### ఇస్లామాబాద్‌కు జేడీ వాన్స్..

ఇరాన్‌తో చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మంగళవారం పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అమెరికా అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మరోవైపు ఇరాన్ చర్చల్లో పాల్గొనడంపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. అమెరికా దిగ్బంధనం ఎత్తివేసే వరకు చర్చల్లో పాల్గొనేది లేదని ఇరాన్‌కు చెందిన ఓ వర్గం పేర్కొన్నట్లు తెలుస్తోంది. చర్చల కోసం ఇరాన్ ప్రతినిధి బృందం మంగళవారం ఇస్లామాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతుందని ఆ దేశానికి చెందిన మరో వర్గం వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇక, చర్చలకు వాన్స్ హాజరుకానున్న నేపథ్యంలో.. ఘాలిబఫ్ కూడా ఇందులో పాల్గొనే అవకాశం ఉన్నట్లు అవి వెల్లడించాయి.

### ప్రత్యక్ష చర్చలకు ఓకే: ట్రంప్

ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు. 'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా సమర్థవంతమైన వ్యక్తులు ఉన్నారు. ఒకవేళ నేరుగా నన్నే కలవాలనుకున్నా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు' అని ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఇక, చర్చల నేపథ్యంలో అమెరికా మాజీ సీఐఏ చీఫ్ డేవిడ్ హెచ్ పెట్రాయస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం ఉందన్నారు.

# చమురు శుద్ధి కర్మాగారంలో ప్రమాదం

## హైడ్రోకార్బన్ల లీకేజీనే కారణం



**రాజస్థాన్ :** రాజస్థాన్‌లోని పచ్‌ప్రద హెచ్‌పీసీఎల్ రిఫైనరీలో హైడ్రోకార్బన్ల లీకేజీ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగిందని కంపెనీ వెల్లడించింది. హైడ్రోకార్బన్లు లీక్ అవడంతో క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్‌లోని హీట్ ఎక్స్ఛేంజర్ సర్క్యూట్‌లో ప్రమాదం నెలకొంది. ఈ ప్రమాదంలో అగ్నికీలలు హీట్ ఎక్స్ఛేంజర్‌కు మాత్రమే వ్యాపించాయి. రిఫైనరీ అత్యవసర సిబ్బంది వెంటనే స్పందించి వాటిని అదుపులోనికి తీసుకొచ్చారు. సీడీయూ, వ్యాక్యూమ్ డిస్టిలేషన్ యూనిట్‌ని వేరు చేయడంతో రిఫైనరీలోని మిగిలిన భాగాలపై మంటల ప్రభావం పడలేదని కంపెనీ తెలిపింది. ఈ ప్రమాదంలో సిబ్బంది ఎవరూ గాయపడలేదని కంపెనీ వెల్లడించింది. రిఫైనరీలో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడానికి అత్యవసర సహాయక చర్యల బృందం రంగంలోకి దిగింది. వాస్తవానికి ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఈ రిఫైనరీని ప్రారంభించాల్సి ఉంది. దీనికి ఒక్క రోజు ముందే ప్రమాదం జరగడంతో మోదీ పర్యటన వాయిదా పడింది.



### అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని..

## ఇరాన్ జలాల్లోకి సూపర్ ట్యాంకర్

**ఇరాన్ :** హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా కట్టుదిట్టమైన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని ఇరాన్‌కు చెందిన ఓ సూపర్ ట్యాంకర్ తిరిగి తమ జలాల్లోకి చేరుకున్నట్లు తెలుస్తోంది. నౌకల ట్రాకింగ్ డేటా ప్రకారం.. 20 లక్షల బ్యారెళ్ల చమురుతో నిండిన ఈ సూపర్ ట్యాంకర్ మార్చిలో ఇరాన్ నుంచి ఇండోనేసియాకు బయలుదేరింది. రియూ ద్వీప సమూహానికి చేరుకున్నాక.. మరొక సూపర్ ట్యాంకర్‌లోకి ఆ చమురును బదిలీ చేసింది. అనంతరం తిరిగి ప్రయాణం ప్రారంభించింది. ఒకవైపు అమెరికా దిగ్బంధనం కొనసాగుతుండగానే.. దాన్ని తప్పించుకొని స్వదేశీ జలాల్లోకి చేరుకొంది. త్వరలోనే అది ఖర్గ్ ద్వీపానికి వెళ్లనుంది. ఈ చర్య అమెరికా దిగ్బంధనంపై సాధించిన గొప్ప విజయంగా టెహ్రాన్ అభివర్ణించింది. అయితే దీనిపై అమెరికా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలాఉండగా.. అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఇరుదేశాల మధ్య జరగాల్సిన రెండోవిడత చర్చలపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకొని.. ఇరాన్ నౌక తన సొంత జలాల్లోకి ప్రవేశించడం కీలక పరిణామంగా మారింది.

## కౌంటింగ్ వరకు.. స్ట్రాంగ్ రూమ్‌లు తెరవొద్దు : ఈసీ

**కేరళ :** కేరళలోని జిల్లా ఎన్నికల అధికారులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందువరకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లను తెరవకూడదని ఆదేశాలు జారీచేసింది. కొయ్‌కోడ్ జిల్లాలోని పెరంబ్ర నియోజకవర్గంలోని ఈవీఎంలను ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచినట్లు ప్రచారం జరిగింది. దీంతోపాటు పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలోని మరో స్ట్రాంగ్ రూమ్ తెరిచేందుకు యత్నించారన్న కథనాలు వెలువడ్డాయి. ఇదికాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ క్రమంలోనే కేరళ ప్రధాన ఎన్నికల అధికారి రతన్ యు కెల్కర్ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లను, సీల్ వేయని గదులను తెరవడం లాంటివి చేయొద్దని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, భద్రతను కాపాడేందుకు అధికారులంతా ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని కోరారు. కాగా.. కేరళలోని 140 నియోజకవర్గాలకు ఈనెల 9న అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. వీటికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది.



## ఇరాన్ చమురు గమ్యస్థానం అమెరికానే

### ట్రంప్ ఆసక్తికర పోస్టు

**వాషింగ్టన్ :** అమెరికా- ఇరాన్ మధ్య రెండోవిడత చర్చలపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇరాన్ చమురుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. ఆ దేశానికి చెందిన వందలాది చమురు నౌకలు అమెరికా వైపునకు వస్తున్నట్లు తెలిపారు. 'తమ చమురును అమెరికా తీసుకోవడానికి వీలుగా ఇరాన్ నాయకత్వమే నౌకలపై ఒత్తిడి తెచ్చింది. ఈ నౌకల గమ్యస్థానం టెక్సాస్, లూసియానా, అలాస్కా అయ్యే అవకాశం ఉంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడించలేదు.

### చర్చలకు రాకపోతే.. తీవ్ర పరిణామాలు: ట్రంప్

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలవనుందని ట్రంప్ పేర్కొన్నారు. అదే సమయంలో యుద్ధంపై తప్పుడు కథనాలు రాస్తోన్న అమెరికాకు చెందిన కొన్ని వార్తా సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అమెరికా సైనిక కార్యకలాపాలు చాలా బాగా సాగుతున్నాయంటూ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. యూఎస్ దళాల పనితీరును అధ్యక్షుడు ప్రశంసించారు. ఒప్పందం కుదిరేవరకు ఇరాన్ నౌకల రాకపోకలపై దిగ్బంధనం కొనసాగుతోందని ఉద్ఘాటించారు. దిగ్బంధనంతో ఆ దేశానికి రోజుకు 500 మిలియన్ డాలర్లు నష్టమన్నారు. ఇదిలాఉండగా.. పాకిస్థాన్ వేదికగా తమతో చర్చలకు ఇరాన్ వస్తుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఒకవేళ చర్చలకు రాకపోతే వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఓ ఇంటర్వ్యూలో హెచ్చరికలు చేశారు. ఇరాన్ తమతో ఒక ఒప్పందం కుదుర్చుకుని.. వారి దేశాన్ని తిరిగి అభివృద్ధి చేసుకుంటుందన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగిఉండకూడదని ట్రంప్ పునరుద్ఘాటించారు.




## బెంగాల్‌లో.. బైక్ ర్యాలీలు, వెనుక కూర్చోవడంపైనా నిషేధం

**బెంగాల్ :** అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్ సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలకు ఉపక్రమించింది. బైక్ ర్యాలీలను పూర్తిగా నిషేధించింది. రాత్రిపూట రాకపోకలను నియంత్రించడం, బైక్‌లపై వెనుక కూర్చునే వారిపైనా ఆంక్షలు విధించింది. మంగళవారం నుంచే ఆ ఆంక్షలను అమలు చేయాలని ఎన్నికల విధుల్లో ఉండే ఆయా విభాగాలకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ నేపథ్యంలో సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు బైకులు, స్కూటర్లను రోడ్లపైకి అనుమతించరు. వైద్యసేవలు, కుటుంబ వేడుకలు వంటి అత్యవసర కార్యక్రమాలకు హాజరయ్యే వారిని మాత్రమే అనుమతిస్తారు. బైక్ ర్యాలీలపై పూర్తిగా నిషేధం విధించారు. పగటిపూట బైక్‌లపై వెనుక కూర్చొనే వారిపై (ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు) ఆంక్షలు విధించారు. పాఠశాలలు, కాలేజీ విద్యార్థులను తీసుకెళ్లే వారికి మినహాయింపు ఇచ్చారు. పోలింగ్ రోజు కూడా బైక్‌లపై వెనుక కూర్చొనే వారిపై ఆంక్షలు కొనసాగుతాయన్నారు.

### మహిళా బిల్లును చంపింది మోదీయే : ఖర్గే

ఎన్నికల వేళ ఓటర్లపై బెదిరింపులకు పాల్పడటం, పోలింగ్‌కు వెళ్లే వారికి ఆటంకం కలిగించడం, జామింగ్‌లను నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. మినహాయింపు కోరుకునే వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఇరుకైన వీధుల్లో నగదు, మద్యం తరలించేందుకు కొన్ని రాజకీయ పార్టీలు బైక్‌లను ఉపయోగించే అవకాశం ఉందని ఓ అధికారి పేర్కొన్నారు. ఇదిలాఉంటే, ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో తొలి దశ పోలింగ్ జరగనుంది.



## త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమలో పేలుడు.. పలువురు మృతి


**త్రిస్సూర్ :** కేరళ త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. అనేక మంది గాయపడినట్లు సమాచారం. పూరం వేడుక కోసం ముండతికోడ్‌లో నిల్వ ఉంచిన బాణసంచా కేంద్రంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, ఘటనా స్థలానికి అదనంగా అంబులెన్సులను తరలించాలని అధికారులకు సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు మెడికల్ కాలేజీలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# 100% ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలి

**కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ**



భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరముందన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్ ఇంధన రంగం 87 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందుకోసం ఏకంగా ఏటా రూ.22 లక్షల కోట్లను ఖర్చుచేస్తోంది. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇంధన ప్రత్యామ్నాయ ఉత్పత్తులపై దృష్టి సారించాలి. కేవలం ఇథనాల్‌తోనే కాకుండా చెత్త నుంచి హైడ్రోజన్ తయారీ వంటి వినూత్న పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్‌తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలి" అని గడ్కరీ అన్నారు. పెట్రోల్ ఉత్పత్తుల్లో 20 శాతం ఇథనాల్ వాడకంపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తోసిపుచ్చారు. అంతేకాకుండా ఆటోమొబైల్ కంపెనీలు వాహనాల ధరల మీదనే కాకుండా ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలకు అనుకూలంగా ఉండేలా నాణ్యమైన ఇంజన్ల తయారీపై దృష్టి సారించాలన్నారు.






## మూడో రోజూ లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, అమెరికా- ఇరాన్ మధ్య శాంతి చర్చలపై ఆశావహ దృక్పథం సూచీలను ముందుకు నడిపించాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలూ తగ్గుముఖం పట్టడం కలిసొచ్చింది. దీంతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంక్, ఎఫ్ఎంసీజీ సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 750 పాయింట్లు మేర లాభపడగా.. నిఫ్టీ 24,550 స్థాయి ఎగువన ముగిసింది. సెన్సెక్స్ 78,617.16 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,520.30) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 79,367.08 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 753.03 పాయింట్ల లాభంతో 79,273.33 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 211.75 పాయింట్ల లాభంతో 24,576.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 33 పైసలు క్షీణించి 93.49గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టైటాన్, రిలయన్స్, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 94.70 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4781 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.





# ఉప్పల్‌లో దుమ్మురేపిన సన్‌రైజర్స్..

**ఢిల్లీపై ఘన విజయం**
**అభిషేక్ సూపర్ సెంచరీ**
**రాణించిన బౌలర్లు**

**హైదరాబాద్:** ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 47 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 242 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన ఢిల్లీ 20 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 195 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో నితీశ్ రాణా (57; 30 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులు) టాప్ స్కోరర్. సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించారు. ట్రిస్టన్ స్టబ్స్ (27) ఫర్వాలేదనిపించాడు. పాథుమ్ నిశాంక (8), డేవిడ్ మిల్లర్ (0), అక్షర్ పటేల్ (2) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో ఎషాన్ మలింగ 4, హర్ష్ దూబె 3, సాకిబ్ హుస్సేన్, మదుశనక తలో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లలో అభిషేక్ శర్మ (135నా, 68 బంతుల్లో 10 ఫోర్లు 10 సిక్సులు) అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ట్రావిస్ హెడ్ (37) రాణించాడు. ఇషాన్ కిషన్ (25) దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. హెన్రిచ్ క్లాసెన్ (37నా) నాటౌట్‌గా నిలిచాడు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక్కడే వికెట్ తీసుకున్నాడు. మిగతా బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు.



## భారత్‌లో 1/4 వంతు పడిపోయిన ఎరువుల ఉత్పత్తి

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం వ్యవసాయ రంగంపైనా పడింది. దేశీయంగా ఎరువుల ఉత్పత్తికి సంబంధించిన గణాంకాలే ఇందుకు నిదర్శనం. మార్చి నెలలో దేశీయంగా వీటి ఉత్పత్తి దాదాపు నాలుగో వంతు తగ్గిపోయిందని కేంద్రం వెల్లడించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడి నుంచి సహజ వాయువు దిగుమతులు తగ్గుముఖం పట్టడంతో ఆ మేర ఉత్పత్తిపై ప్రభావం పడింది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి అనంతరం హర్మూజ్ జల సంధి గుండా నౌకల రాకపోకలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఇంధన సరఫరాపై ప్రభావం పడింది. యూరియా వంటి ఎరువుల తయారీకి సహజ వాయువు కీలకం. దిగుమతులు తగ్గుముఖం పట్టడంతో ఎరువుల తయారీ 24.6 శాతం తగ్గినట్టు కేంద్రం సోమవారం వెల్లడించింది. అయితే ఎరువులు తగిన స్థాయిలో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి నెలలో 3.4 శాతం, జనవరిలో 3.7 శాతం, డిసెంబర్‌లో 4.1 శాతం ఉత్పత్తి పెరగడం గమనార్హం. సాధారణంగా ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్-జులై నెలల్లో దేశీయంగా ఎరువులకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. రబీ సీజన్‌కు సంబంధించి అక్టోబర్- నవంబర్‌లో మళ్లీ డిమాండ్ ఉంటుంది. ఎరువులను దేశీయంగా ఉత్పత్తి చేయడంతో పాటు యూరియా, ముడి పదార్థాలను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ ప్రభావం రైతులపై పడకుండా సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం 11 శాతం ఇటీవల పెంచింది.

## యాపిల్ సీఈవోగా జాన్ టర్నెస్..

టెక్ దిగ్గజం యాపిల్ తన నాయకత్వంలో భారీ మార్పులను ప్రకటించింది. ఎన్విడియాతో పోటీకి అనుగుణంగా కొత్త నాయకుడిని ఎంపిక చేసింది. 15 ఏళ్లుగా కంపెనీకి సీఈవోగా సేవలు అందించిన టిమ్ కుక్ ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న జాన్ టర్నెస్‌కు కొత్త సీఈవోగా పగ్గాలు అప్పగించింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆయన దీనిని స్వీకరించనున్నారు. ఇక ఇప్పటివరకు సీఈవో స్థానంలో ఉన్న టిమ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. సీఈవోగా కుక్ 2011లో బాధ్యతలు చేపట్టాక కంపెనీ షేరు విలువ 20 రెట్లు పెరిగి ఆర్థిక మహాశక్తిగా ఉదయించింది. ఇక జానీ స్రౌజీని కంపెనీ చీఫ్ హార్డ్‌వేర్ ఆఫీసర్‌గా నియమించింది. ఇక గతంలో జాన్ టర్నెస్ నాయకత్వం వహించిన హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగానికి సీనియర్ టామ్ మెరీబ్‌కు అప్పగించారు.

### ఎన్విడియాతో పోటీకి సై..

ఈ నాయకత్వ మార్పుతో యాపిల్ ఆపరేషనల్-సప్లైచైన్ నైపుణ్యాల నుంచి హార్డ్‌వేర్, ఏఐ వైపు దృష్టి మరల్చినట్లైంది. ముఖ్యంగా చిప్ దిగ్గజం ఎన్విడియాతో టెక్నాలజీ, ఏఐ విభాగంలో పోరుకు సిద్ధమవుతోంది. ఇటీవలే ఎన్విడియా యాపిల్ మార్కెట్ విలువను దాటేసింది. 2001లో యాపిల్‌లో చేరిన టర్నెస్‌కు ఇప్పుడు వయసు 50 ఏళ్లు. ఆయన సుదీర్ఘకాలం కంపెనీని నడిపించవచ్చన్న అంచనాలున్నాయి. కంపెనీ కీలక ప్రాజెక్టులైన మ్యాక్, ఐపాడ్స్, ఎయిర్‌పాడ్స్ డిజైనింగ్, డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషించారు. మ్యాక్ విక్రయాలను పుంజుకొనేలా చేసేందుకు 'ప్రో'ను తీసుకొచ్చారు.



# నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మూడో టీ20

**జొహానెస్‌బర్గ్:** భారత మహిళల క్రికెట్ జట్టుకు సవాల్! దక్షిణాఫ్రికాతో అయిదు టీ20ల సమరంలో తొలి రెండు మ్యాచ్‌లు ఓడి.. సిరీస్‌లో వెనుకబడిన హర్మన్‌ప్రీత్ బృందం కీలక పోరుకు సిద్ధమైంది. బుధవారం జరిగే మూడో టీ20లోనూ భారత్ ఓడిపోతే సిరీస్ గల్లంతే. ఈ నేపథ్యంలో ఈ మ్యాచ్‌లో గెలిచి.. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన తొలి రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 13, 12 పరుగులే చేయడం జట్టును దెబ్బ తీసింది. మూడో టీ20లో ఆమె ఫామ్ అందుకుంటుందని భారత్ ఆశిస్తోంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఫామ్ కూడా కలవరపెడుతోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో దీప్తి బ్యాటింగ్ ఆర్డర్‌లో 9వ స్థానం లో దిగింది. తొలి మ్యాచ్‌లో ఒక పరుగు చేసి నాటౌట్‌గా నిలిచిన ఆమె.. రెండో మ్యాచ్‌లో ఒక పరుగుకే ఔటైంది. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ బంతితో విఫలమై ఒక వికెటూ తీయలేకపోయింది. మూడో టీ20లో భారత్ సత్తా చాటాలంటే స్మృతి, దీప్తి రాణించడం భారత్‌కు కీలకం. మరోవైపు లారా వోల్వార్ట్ సారథ్యంలోని దక్షిణాఫ్రికా జోరు మీద కనిపిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో సఫారీ బౌలర్లు.. భారత బ్యాటర్లకు కళ్లెం వేశారు. బ్యాటింగ్‌లోనూ ఆ జట్టు జోరు ప్రదర్శిస్తోంది.

### నాలుగో ర్యాంకులో స్మృతి

భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ స్మృతి మంధాన ఐసీసీ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. మంగళవారం ప్రకటించిన జాబితాలో స్మృతి 2 స్థానాలు కోల్పోయింది. తాజాగా దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 13, 12 పరుగులే చేయడం స్మృతి ర్యాంకింగ్‌పై ప్రభావం చూపించింది. మరోవైపు ఓపెనర్ షెఫాలి వర్మ ఆరో ర్యాంకులో ఉంది. రెండో టీ20లో అర్ధసెంచరీ (38 బంతుల్లో 57) చేసిన షెఫాలి.. రెండు ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ జాబితాలో జార్జియా వోల్ (ఆస్ట్రేలియా) నంబర్‌వన్‌గా ఉంది.






# జైలర్-2 షూటింగ్ పూర్తి

## కేక్ కట్ చేసి సెలబ్రేషన్ చేసుకున్న యూనిట్



సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ గురించి తాజాగా కీలక అప్‌డేట్ వెలువడింది. చిత్ర బృందం అధికారికంగా షూటింగ్ పూర్తయిందని ప్రకటించడంతో, అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా చిత్ర యూనిట్ రజనీతో కలిసి కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ జరుపుకుంది. ఈ సందర్భంగా బయటకు వచ్చిన ఫోటోలు, వీడియోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా పూర్తి చేస్తే, సినిమా అనుకున్న సమయానికి ముందే విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు చిత్ర బృందం అధికారిక విడుదల తేదీని ప్రకటించలేదు. దీంతో అభిమానులు రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, ఎస్.జే. సూర్య, మోహన్‌లాల్, రమ్య కృష్ణన్, మిర్నా మీనన్, యోగి బాబు వంటి పలువురు ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా, సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే 'జైలర్ 2' షూటింగ్ పూర్తవడంతో, ఇప్పుడు అందరి దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరియు రిలీజ్ డేట్‌పై ఉంది.

# జూన్ 11న డ్రాగన్ మూవీ విడుదల

ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ప్యారడైజ్ కోసం రెండేళ్ల సమయం

## నటి కాయదు లోహర్ సంచలన నిర్ణయం



తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

# కిల్లింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న ఫరియా అబ్దుల్లా

తెలుగు చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న యంగ్ బ్యూటీలలో ఒకరైన ఫరియా అబ్దుల్లా 1998 మే 28న హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో జన్మించింది. ఆమె తన విద్యాభ్యాసాన్ని హైదరాబాదులోనే పూర్తి చేసింది. హైదరాబాదులోని లయోలా కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ చదివిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 2021లో విడుదలైన జాతి రత్నాలు సినిమాతో వెండితెరకు పరిచయమైన ఫరియా, ఇందులో చిట్టి పాత్రలో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఒక్కసారిగా

ఈ చిత్రంతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు రావడం ప్రారంభమైంది. అయితే జాతి రత్నాలు తర్వాత నటించిన సినిమాలు పెద్ద స్థాయిలో విజయాన్ని అందించలేకపోయినా, ఫరియాకు అవకాశాలు మాత్రం బాగానే వస్తున్నాయి. ఆమె చివరిగా గుర్రం పాపిరెడ్డి సినిమాతో ప్రేక్షకులను పలకరించింది. ఈ చిత్రం కూడా ఆమెకు ఆశించిన విజయాన్ని అందించలేకపోయింది. ఇక సినిమాల్లో వీలు చిక్కినప్పుడల్లా తన అందంతో ఆకట్టుకునే ఈ పొడుగు కాళ్ల సుందరి సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు షేర్ చేసింది.



# సూర్య బి పాజిటివ్ చిత్ర టీజర్ విడుదల



కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ దయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ దయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. బలగం సత్య, లిరిసిస్ట్ రాంబాబు గోసాల కూడా చిత్ర విజయానికి తమ ఆకాంక్షలను తెలియజేశారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది.

# శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ




మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యా ప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆక ర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుం డగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నా రు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com